

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాతున్న పుట్ట మధూకర్

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

- మున్నూరు కాపులు నాకు మద్దతివ్వడం చాలా సంతోషం
- బీసీ సామాజిక వర్గం రాజకీయంగా ఎదగకుండా కాంగ్రెస్ అడ్డుకుంటోంది
- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా మధూకర్

మహదేవపూర్, అక్టోబర్ 27: మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు అన్నారు. మండల కేంద్రంలో మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొన్న మహదేవపూర్ మండలానికి చెందిన ముస్లింలు, మహిళలు ముందుకు వచ్చి బీఆర్ఎస్ పార్టీ కాపాడుకుంటాం.. మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారని, ఇప్పుడు మున్నూరు కాపులు చైతన్యవంతులై ఏకతాటిపైకి వచ్చి తనకు మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. మహదేవపూర్ ప్రజల్లో చైతన్యం వచ్చిందని ఇదే రీతిలో నియోజకవర్గ ప్రజలకు రావాలని ఆయన ఆకాంక్షించారు. మంథని నియోజకవర్గంలో రాజకీయంగా బీసీ సామాజికవర్గం ఎదగకుండా కాంగ్రెస్ అనేక విధాలుగా అడ్డుకుంటోందని ఆరోపించారు. తాను బీసీ బిడ్డగా రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేస్తుంటే తనను రాజకీయ సమాధి చేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రతి పేదోడు గౌరవంగా బతకాలన్నదే తన లక్ష్యమని, ఆ దిశగా తాను పోరాటం చేస్తున్నానని పేర్కొన్నారు. పేద వర్గాల బిడ్డలు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌లో రెండు హాస్టళ్లు ఏర్పాటు చేసి పైసా ఖర్చు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మున్నూరు కాపు కులస్తులు గొప్పగా ఆలోచన చేసి తనను ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ప్రతి కార్యకర్త నేనే అభ్యర్థిననే భావనతో పనిచేయాలి
- రమణారెడ్డి గెలుపు పల్లెల అభివృద్ధికి మలుపు
- ప్రతిపక్షాల అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి



వెలిశాలలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి, పంగిడిపల్లిలో హాజరైన ప్రజలు, కార్యకర్తలు

టేకుమట్ల, అక్టోబర్27: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, పెద్దంపల్లి, వెలిశాల, రామకృష్ణాపూర్, గర్మిళ్లపల్లి, రాఘువాపూర్, ద్వారకపేట, బూర్నపల్లి, వెంకట్రావ్‌పల్లి గ్రామా ల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త నేనే ఎమ్మెల్యే అభ్యర్థిననే భావనతో ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయమని చెప్పాలన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఈ పదేండ్లలో చేసిన ప్రగతిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు అధికారమే ధ్యేయంగా చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్‌ని నమ్మితే కర్ణాటక ప్రజలు పడుతున్న కష్టాలను ఇక్కడ వివరించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలతోపాటు ప్రజా అవసరాలను బట్టి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఎన్నో ఉన్నాయని, వాటిని బాగా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరాలన్నారు. బీఆర్ఎస్‌లో ఎలాంటి వర్గాలు లేవని, మనదంతా ఒకటే గులాబీ వర్గమని పేర్కొన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, వారిని గుర్తించి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. 60 ఏండ్లు కాంగ్రెసోల్లు పెట్టిన అరిగోసను, 10 ఏండ్లలో కేసీఆర్ చేసిన ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. మమ్మల్ని నమ్మి ఓటేసిన వారికి ఎంతో అభివృద్ధి చేశామని, కానీ మనల్ని విమర్శించే నాయకుడు తన సొంత లాభం కోసం ఎన్ని పార్టీలు మారాడో ప్రజలు గమనించాలన్నారు. భూపాలపల్లిలో గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు రెడ్డి రాజుల రాజు తదితరులు సర్పంచ్ కొలిపాక రాజయ్య, ఎంపీటీసీ సంగి రవి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా, గండ్ర జ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి గండ్ర భూపాల్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవి, మార్కెట్ కమిటీ డెరెక్టర్లు మంచాల మొగిలి, మారం లింగారెడ్డి, సర్పంచ్‌లు స్వర్ణలత, వసంత, విజయ, లతారామారావు, స్వామీరావు, ఉమేందర్ రావు, మహిపాల్‌రెడ్డి, నల్లబెల్లి రవీందర్, శ్రీను, మొగిలి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఆది రఘు, తోట గట్టయ్య, వంగ నరేశ్, లచ్చిరెడ్డి, సారయ్య, సంపత్‌రావు, శంకర్, బందెల నరేశ్, కుమార్, అక్రం, తిరుపతి, శ్రవణ్, వెంకటేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటెయ్యండి

- గండ్రకు మరోసారి అవకాశమివ్వండి
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో విస్తృత ప్రచారం



సెగ్గంపల్లిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, బీఆర్ఎస్ నాయకులు

కృష్ణకాలనీ, అక్టోబర్ 27: నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో పార్టీ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ అన్నారు. మరోసారి ఆయనకు అవకాశమివ్వాలని కోరారు. శుక్రవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో సెగ్గంపల్లి, జంగేడులో వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ, మ్యానిఫెస్టో వల్ల కలిగే లాభాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 5వ వార్డులో ఇన్‌చార్జి సింగనవేణి విజేత, 11వ వార్డులో కౌన్సిలర్ బానోత్ రజిత, 14వ వార్డులో కౌన్సిలర్ ధార పూలమ్మ, 19వ వార్డులో ఇన్‌చార్జి భాగ్యలక్ష్మి, 20వ వార్డులో అధ్యక్షుడు రడపాక రమేశ్, 23వ వార్డులో కౌన్సిలర్ మేకల రజిత, 25వ వార్డులో కౌన్సిలర్ సజ్జనపు స్వామి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సెగ్గం సిద్ధు, గోనె రవీందర్, దుర్గం అశోక్, గజ్జె రాజు, శ్రీకాంత్ పటేల్, కుమార్, సెగ్గం సురేందర్, రంజిత్, బెబడి కోటేశ్వర్, బోడికల రాజు, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, స్వామి, దొంగల రమేశ్, దుండ్ర కుమార్ యాదవ్, మోతే రాజు, జాగరి అజయ్‌యాదవ్, పోలవేని ప్రసాద్, కోడారి రాజు, తాతా సంపత్, కన్నం శ్రీనివాస్, మేకల తిరుపతి, పల్లవేని సతీశ్, గుండెవేని రాజైలు, నంగావత్ ప్రకాశ్, పెసరు నాగరాజు, దేవేందర్, చిన్నాల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు


- గులాబీ గూటికి చేరిన వైఎస్సార్సీపీ, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

వెంకటాపూర్, అక్టోబర్ 27: మండల కేంద్రంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేశ్, మండల అధ్యక్షుడు బల్ల ప్రతాప్ శుక్రవారం భారత రాష్ట్ర సమితిలో చేరారు. వీరికి బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెట్టు సురేశ్ మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.

**వంద మంది బీజెపి, కాంగ్రెస్ నాయకులు**

మండలంలోని భూర్గుపేటకు చెందిన గ్రామ కమిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బండ సతీశ్, గాజుల నరసయ్య, నీలాల రాకేశ్, బండ బద్రి, నీరాల శ్రీను, సురేశ్, బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు లెక్కల రవీందర్‌రెడ్డి, నాయకులు వేల్పుల సుదర్శన్, ఉప్పుల రత్నాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ఆధ్వర్యంలో వందమందికి పైగా గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, 24 గంటల కరెంట్, రైతుబీమా, రైతుబంధు, బీసీ బంధు వంటి కార్యక్రమాలకు ఆకర్షితులమై చేరామని అన్నారు. వారికి జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, సీనియర్ నాయకులు మల్క రమేశ్, బుర్ర సమ్మయ్యగౌడ్, గై అశోక్, మండల శ్రీధర్‌రెడ్డి, పోశాల వీరమల్లుగౌడ్, వెంకటాపూర్ సర్పంచ్ మెడబోయిన అశోక్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, జిల్లా ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు కోళ్ల వెంకన్న, మండల సభ్యుడు కూరెళ్ల రామాచారి, సీనియర్ నాయకులు వెంకటరామ్మోహన్‌రావు, నర్సింగరావు, ఉమ్మడి సాంబయ్య, చీకుర్తి మధుయాదవ్, మూడు వీరేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామిల్ల రాజేందర్, సాద యాదగిరి, చంటి భద్రయ్య, భాషవేణి పోశాలు, దగ్గు ప్రభాకర్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

# బీఆర్ఎస్‌తోనే ప్రతి ఇంటికీ సంక్షేమం

- వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి
- భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు



మామిడిగూడెంలో మాట్లాడుతున్న అభ్యర్థి తెల్లం వెంకట్రావు

చర్ల, అక్టోబరు 27: వచ్చే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మామిడిగూడెం, కుదునూరు, కలివేరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెల్లం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో భద్రాచలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు రమేశ్‌గౌడ్, ఎంపీపీ గీద కోదండరామయ్య, ప్ర చార కార్యదర్శి కొటేరు శ్రీనివాసరెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు కాపుల నాగరాజు, ఎంపీటీసీ కుంజా నాగేశ్వరరావు, తుర్రం రవి, సీనియర్ నాయకులు సీతాపతిరాజు, కొప్పినీడు బాబూరావు, తాతా రాజు, ముప్పిడి రమేశ్, వేములవాడ కృష్ణార్జున రావు, విజయ్ పాల్గొన్నారు.